


నేటి దినపత్రిక

# సూర్య

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 24 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8




## సమ్మక్క సారలమ్మ అశీర్వాదంతోనే తెలంగాణలో

# ఇందిరమ్మ రాజ్యం

ఈ నెల 27వ తేదిన రెండు హామీల అమలు ప్రారంభం


రూ. 2లక్షల రుణ మాఫీపై త్వరలోనే రైతులకు శుభవార్త

కేసీఆర్ కుటుంబ దోపిడిపై

బిజేపి ఎందుకు స్పందించడం లేదు

2 లో







# జన సంద్రం

# మేడారం

తల్లులకు మొక్కులు

సమ్మక్క, సారలమ్మకు చీరె, సారె


ఒడి బియ్యం సమర్పించుకున్న భక్తులు

బంగారంతో నిండిన గద్దెలు

నేడు వన ప్రవేశం

మేడారం , ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: మేడారం వనమంతా జన సంద్రమైంది. తల్లుల నామ స్మరణ తో కొండా కొన , వాగూ వంక దరు వేస్తున్నాయి. కన్నెపల్లి నుంచి కదిలొ చ్చిన కల్పపల్లి సారలమ్మను, చిలుకల గుట్టపై నుంచి దిగివచ్చిన *మిగతా 3లో..*





# ప్రజలు సంతోషంగా ఉండాలని తల్లులను వేడుకున్న

మేడారం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: అమ్మ వార్లను దర్శించి మొక్కులు అప్ప చెప్పడం అదృష్టంగా భావిస్తున్నానని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్సైతో పాటు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా మేడారం జాతరకు వచ్చి సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా *మిగతా 8లో..*



అమ్మ వార్లను దర్శించి మొక్కులు

అప్పచెప్పడం అదృష్టంగా భావిస్తున్నా

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై

దేశంలోనే అతి పెద్ద అదివాసీ జన జాతర మేడారం జాతర

కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా

# 27వ తేదీన రెండు హామీలు ప్రారంభం

### 2 లక్షల రుణమాఫీపై త్వరలోనే రైతులకు శుభవార్త

### సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతోనే తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అంకం వినయ్ కుమార్ సూర్య ప్రతినిధి ములుగు, మేడారం నుండి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్: ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలెండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న చిక్కుముడులు విప్పుతూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా శ్రీ సమ్మక్క-సారలమ్మలకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నిలువెత్తు బంగారం (బెల్లం), పసుపు, కుంకుమ,గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామన్నారు. రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీనిపై బ్యాంకులతో చర్చిస్తున్నామని, త్వరలోనే రైతులకు మంచి శుభవార్త చెప్పబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, 6,956 మంది స్టాఫ్ నర్సుల నియామకం, 441 సింగరేణి ఉద్యోగులు, 15 వేల పోలీసు, ఫైర్ డిపార్టుమెంట్ ఉద్యోగాలు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. మార్చి 2వ తేదీన మరో 6 వేలపైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామన్నారు. రెండు లక్షల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పామో... దానికి తగినట్లు 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, వాటిని ప్రజలకు కనిపించేలా.. కుళ్లుకుంటున్న వారికి వినిపించేలా ఎల్బీ స్టేడియంలోనే వేలాది మంది సమక్షంలో వారికి నియామక పత్రాలు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చినా ఇవ్వలేదంటూ మామా అల్లుళ్లు, తండ్రీ కొడుకలు తమ ప్రభుత్వంపై గోబెల్స్ అబద్ధపు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు పది స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

## ప్రెస్ అకాడమీ ఛైర్మన్ను నియమిస్తాం...

త్వరలోనే ప్రెస్ అకాడమీ ఛైర్మన్ను నియమిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చి వంద రోజులు కాలేదని, జర్నలిస్టులు పదేళ్లు ఓపిక పట్టారని, త్వరలోనే వారి అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వాన్ని తేవడంతోనే జర్నలిస్టుల పని అయిపోలేదని కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టడానికి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. వాళ్లు ఇద్దరి (బీజేపీ-బీఆర్ఎస్ను ఉద్దేశించి) సమన్వయం మీకు తెలుసని, ఉదయం, సాయంత్రం మాట్లాడుకుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. పది సీట్లు బీజేపీకి, ఏడు సీట్లు కేసీఆర్కు మాట్లాడుకొని ఎన్నికలకు రాబోతున్నారని, ఆ చీకటి ఒప్పందాన్ని మీడియా మిత్రులు తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తితో....

సమ్మక్క-సారలమ్మ తల్లుల ఆశీర్వాదంతోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పాడిపంటలతో ప్రజలు విలసిల్లాలని, తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని సమ్మక్క సారలమ్మను వేడుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంతో, ఈ ప్రాంత శాసనసభ్యురాలు, మంత్రి సీతక్కతో తనకున్న వ్యక్తిగత అనుబంధం.. రాజకీయంగా తామిద్దరం కలిసి చేసిన ప్రయాణం అందరికీ తెలుసని ముఖ్యమంత్రి అన్నారు. తాము ఏ ముఖ్య కార్యక్రమం తీసుకున్నా



ఇక్కడ సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులు తీసుకొనే మొదలుపెట్టామన్నారు. 2023, ఫిబ్రవరి ఆరో తేదీన హాత్ సే హాత్ జోడోను ఇక్కడ నుంచే ప్రారంభించామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రజా తీర్పు కాంగ్రెస్కు అనుకూలంగా ఉంటుంది.. కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వ ఏర్పడుతుందని తాము ఆనాడే చెప్పామన్నారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులకు అసౌకర్యం కలగకుండా, అన్నిరకాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి చేస్తామని ఆనాడే చెప్పామని, అలానే చేశామన్నారు. అమ్మల ఆశీస్సులతో సీతక్క, కొండా సురేఖ మంత్రులయ్యారని, తమందరికీ వివిధ హోదాలు, బాధ్యతలు వచ్చాయనన్నారు. ఆ బాధ్యతతోనే సుమారు ఒక కోటి యాభై లక్షల మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దని, ఏర్పాట్లలో లోపం ఉండదనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం రూ.110 కోట్లను జాతరకు కేటాయించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికలు పూర్తికాగానే జాతరపై దృష్టి పెట్టాల్సి రావడంతో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను బృందంగా ఏర్పాటు చేసి సమన్వయంతో పనులు చేయించినట్లు చెప్పారు. ఆడ బిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే తమ ప్రభుత్వ తొలి నిర్ణయమని, జాతరకు ఆడ బిడ్డలు పెద్ద ఎత్తున వస్తున్న నేపథ్యంలో ఆరు వేల ఆర్టీసీ బస్సులతో రవాణా సౌకర్యం ఏర్పాటు చేశామని, అన్ని డిపోల నుంచి బస్సులను ఇక్కడి పంపాలని ఆదేశించడంతో పాటు అదనంగా వంద కొత్త బస్సులు కొనుగోలు చేసి జాతరకు వాటిని వినియోగించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 18 కోట్ల మంది ఆడ బిడ్డలు ఉచిత బస్సులు వినియోగించుకున్నారని, జాతరకు లక్షలాది మంది మహిళలు వచ్చేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడిందని ముఖ్యమంత్రి అన్నారు. సమ్మక్క-సారలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తి అని, ప్రజలపై ఆధిపత్యం చలాయించాలనుకున్న, ప్రజలను పీడించైనా పన్నులు వసూలు చేయాలనుకున్న రాజులను పేదలు, ఆదివాసీ బిడ్డలైన తల్లీబిడ్డలు,తండ్రీ కొడుకులు అంతా కలిసికట్టుగా పోరాడారని ఆయన కొనియాడారు. బడుగుల, ఆదివాసీల పక్షాన కొట్లాడి నేలకు ఒరిగినందునే వందల సంవత్సరాలైనా సమ్మక్క సారలమ్మను దేవుళ్లుగా కొలుస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. తమను నమ్ముకున్న ప్రజల కోసం నిలబడి పాలకులతో కొట్లాడినందుకు అమరులై వారు దేవతలుగా వెలిశారని ముఖ్యమంత్రి శ్లాఘించారు. సమ్మక్క- సారలమ్మల స్ఫూర్తి ప్రజాస్వామిక దేశంలో తెలంగాణ రాష్ట్రంలో తమందరిని ప్రభావితం చేసి పోరాటంలో ముందుకు



నడిపినందునే ఈరోజు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రజలకు చేరువై ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రయత్నాలతో నూటికి నూరు శాతం సమస్యలు పరిష్కారమయ్యాయని తాను అననని, కానీ ఈ ప్రభుత్వం మాది, ఈ ప్రభుత్వానికి మా సమస్యలు చెప్పుకోవచ్చని, ఈ ప్రభుత్వం దగ్గరకు మేం వెళ్లొచ్చు, ఈ ప్రభుత్వం తమ వద్దకు వస్తుందని, మా గ్రామాల్లో మా మాట వింటుంది... మా సమస్యలు పరిష్కరిస్తుంది, తండాలు, గూడేల్లో కూడా ప్రజా పాలన ప్రజలకు చేరువవుతందనే ఒక భరోసా, విశ్వాసాన్ని ఈ 75 రోజుల్లో తాము కల్పించే ప్రయత్నం చేశామని ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్తులోనూ ఈ స్ఫూర్తిని కొనసాగిస్తామని, తమది ప్రజల ఎజెండా అని, ప్రజలు ఏం అంశాలను తమ దృష్టికి తీసుకువస్తున్నారో వాటినే ప్రజల ఎజెండాగా మార్చి ప్రభుత్వ విధానాలుగా మార్చి ముందుకు వెళుతున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.

## ప్రధానమంత్రి సందర్శనకు రావాలి

దక్షణ కుంభమేళాలాంటి ఈ జాతరకు కోటిన్నర మంది భక్తులు వస్తున్నా కేంద్ర ప్రభుత్వం దీనిని జాతీయ పండగగా గుర్తించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మేడారం జాతరను జాతీయ పండగగా గుర్తించాలని తాము ఎన్ని సార్లు కోరినా అలా కుదరదని కేంద్ర పర్యాటక



శాఖ మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర భారతం, దక్షణ భారతం అనే వివక్ష చూపడం సరికాదని ముఖ్యమంత్రి హితవు పలికారు. దక్షణ భారతమనే కాదు ప్రపంచంలోనే సమ్మక్క-సారలమ్మ జాతరకు ఒక గుర్తింపు ఉందని, వారి వీరోచిత పోరాటానికి చరిత్ర పుటల్లో స్థానం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దని, ప్రధానమంత్రి వచ్చి సందర్శించుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గతేడాది ఫిబ్రవరి ఆరో తేదీన మేం ప్రారంభించిన యాత్ర విజయవంతమై ఈ రోజు అధికారంలోకి వచ్చి అధికారికంగా జాతరను నిర్వహించామన్నారు. భవిష్యత్లో ఇంకా సమయం ఉంటుంది కనుక ఈ ప్రాంతంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గుళ్లలో సంపన్నులు, ఆగర్భ శ్రీమంతులు గుళ్లకు వెళితే వజ్రాలు, వైఢూర్యాలు ఇచ్చే సంప్రదాయం ఉందని, కానీ అత్యంత పేదలు, నిరుపేదలు బాధపడుతుంటే సమ్మక్క కలలో ప్రత్యక్షమై బెల్లం ఇస్తే అదే బంగారంగా భావిస్తామని చెప్పడంతోనే ఇక్కడ బెల్లం బంగారమైందని ముఖ్యమంత్రి అన్నారు. ఇక్కడకు రాలేని భక్తులకు ఆన్లైన్ ద్వారా బంగారం (బెల్లం) పంపించే ఏర్పాట్లను దేవాదాయ శాఖ చేసిందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## కేసీఆర్ కుటుంబ దోపిడీ బీజేపీ ఎందుకు స్పందిచలేదు

కాళేశ్వరం ప్రాజెక్టులో దోపిడీ, అక్రమాలు, నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు చూపామని, కేసీఆర్ కళ్లు మూసుకొని ఫాంహౌస్లో ఉండడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కృష్ణా జలాలలను తరలించుకుపోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రాన్ని రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో కేసీఆర్ దివాళా తీయించారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్లుగా దోపిడీకి పాల్పడుతుంటే పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగిన చందంగా ఏనాడూ ప్రధామనంత్రి నరేంద్ర మోదీ అడ్డుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డపై తాము జ్యుడిషియల్ విచారణకు అనుమతి ఇచ్చిన తర్వాత దానిని సీబీఐకి అప్పగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు కేసీఆర్, కేటీఆర్ ఆ కుటుంబంపై కేసు పెట్టారా అని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే రిటైర్డ్ హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల ఆధ్వర్యంలో సాగే విచారణను బీఆర్ఎస్ నాయకలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

## సామాజికన్యాయం-పారదర్శకత

గతంలో ప్రతి పోస్టుకు డబ్బు ఇస్తే తప్ప పోస్టులు వచ్చేవి కావని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. తాము పారదర్శకంగా, సామాజిక న్యాయం పాటిస్తూ పోస్టింగ్లు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగుల్లో న్యాయం జరిగిందా లేదా అని ప్రభుత్వ ఉద్యోగులను అడగాలని ఆయన ప్రజలకు సూచించారు. గతంలో నెల చివర వరకు జీతాలు వచ్చేవి కావని, మొదటి నెల నాలుగో తేదీన, రెండో నెలలో మొదటి తారీఖు ఇవ్వడంతో ప్రభుత్వ ఉద్యోగులు ఆశ్చర్యపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాలనను గాడిలో పెడుతున్నామని, తాను, మంత్రులు సెలవు తీసుకోకుండా పని చేస్తున్నామని, ప్రజలకు మేలు జరిగేలా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

## తెలంగాణ సమాజానికి స్వేచ్ఛ ఇచ్చాం...

సచివాలయంలోకి అందరినీ అనుమతిస్తున్నామని, గతంలో జర్నలిస్టులను సచివాలయంలోకి రానివ్వలేదని, ఇప్పుడు ప్రతి ఛాంబర్కు వెళ్లే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయానికి వెళ్లాలనుకున్న తనను, సీతక్కను గతంలో వెళ్లనివ్వలేదని ఆయన గుర్తు చేశారు. అంతా సచివాలయానికి వెళ్లే స్వేచ్ఛ ఉందని, తెలంగాణ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛ ఇచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, అభివృద్ధి నిరంతరం చేస్తామన్నారు. జాతర వచ్చినప్పుడే కాకుండా నిరంతరం మంత్రులు సీతక్క, కొండా సురేఖల సహాయంతో ఈ ప్రాంత అభివృద్ధిని తానుస్వయంగా పర్యవేక్షిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.













# జన సంద్రం మేడారం

మొదటి పేజీ తరువాయి..

వరాల తల్లి సమ్మక్కను చూసి భక్తులు తరిస్తున్నారు. తల్లీ బిడ్డల త్యాగాలను యాదికి తెచ్చుకొని మొక్కలు చెల్లించుకుంటున్నారు. ముడుపు కట్టిన కానుకులను సమర్పించి సల్లంగ సూడు మంటూ వేడుకుంటున్నారు. వన దేవతలంతా గద్దె లపైకి చేరడంతో మహా జాతరకు లక్షలాది మంది భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. వన దేవలంతా గద్దెలపై కొలువు దీరడంతో మేడారం జన సంద్రమైంది. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులు గద్దెలపైకి చేరడంతో శుక్రవారం భక్తులు వెల్లువలా తరలివచ్చారు. జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి కుటుంబ సభ్యులతో గద్దెల చెంతకు క్యూ కట్టారు. భక్తులు సమర్పించిన బంగారం (బెల్లం) ఇ తర కానుకలతో గద్దెలన్నీ నిండి పోయాయి.

నేడు వన ప్రవేశం

సమ్మక్క ,సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులు శనివారం వన ప్రవేశం చేయనున్నారు. ఈ కార్యక్రమం పూర్తివ్వగానే మేడారం మహాజాతర అధికారికంగా పూర్తవుతుంది. బుధవారం సారలమ్మ రాకతో మొదలైన మహాజాతర అమ్మల వన ప్రవేశంతో ముగుస్తుంది.



















మేడారంసూర్య బృందం, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్) : గుడి.. గోపురం.. అభిషేకం.. అర్చన... ఏమీ లేకుండా కేవలం తల్లుల పైనున్న నమ్మకంతోనే తరలివస్తున్న అశేష భక్తజన కోటికి మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల చల్లని దీవెనలు లభిస్తున్నాయి. గత నెల రోజులుగా మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించుకునేందుకు భక్తజనకోటి పోటీపడుతున్న ఈనెల 21 నుండి అధికారికంగా మేడారం జాతర ఆరంభమైంది. 21న సారలమ్మ తల్లి, గోవిందరాజులు, పడగిద్ద రాజు వనదేవతలు మేడారం గద్దెలను అధిష్టించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించగా 22న అంగరంగ వైభవంగా కోటి నినాదాల మధ్య సమ్మక్క తల్లి మేడారం గద్దెలకు చేరుకుంది. శుక్రవారం నలుగురు వనదేవతలు భక్తి జన కోటికి దర్శన భాగ్యం కల్పించే అవకాశం దక్కింది. పున్నమి వెలుగుల వెలుతురులో జగమేలే తల్లులు భక్తజనకోటికి వరాలు కురిపిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుండి భక్తజన ప్రవాహం మేడారం జాతరకు కొనసాగుతూనే ఉంది. శుక్రవారం రాత్రి వరకు భక్తుల రద్దీ ఏమాత్రం తగ్గకపోవడం



# జగమేలే తల్లులకు..

# జననీరాజనం







## పున్నమి వెలుగుల్లో భక్తులకు తల్లుల వరాలు.... కొనసాగుతున్న భక్తజన ప్రవాహం





తల్లుల మహిమకు నిలువెత్తు నిదర్శనం. కాగా మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతున్న మేడారం జాతర శనివారం సాయంత్రం తల్లుల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది.







### భక్తులకు ఇబ్బందులు లేకుండా

## ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ చర్యలు



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ముల్కలపల్లి-మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన కొలువుదీరిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మొగుళ్లపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ చర్యలు తీసుకుంటున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చే వాహనదారులకు వెహికల్స్ పార్కింగ్ ఏర్పాటు చేసి, ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా చొరవ చూపారు. జాతరలో దొంగల పట్ల ప్రమాదంగా ఉండాలని భక్తులను అప్రమత్తం చేశారు. ఆకతాయిలా భరతం పట్టేందుకు పోలీస్ నిఘాను ఏర్పాటు చేశారు. భక్తుల పట్ల ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ చూపిస్తున్న అభిమానం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ మండల నాయకులు



పర్వతగిరి ( ఫిబ్రవరి 23) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎంపీపీ కమలాపంతులు , మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రామన్న జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి సర్వర్ , మాజీ సర్పంచ్ గటిక సుష్మా మహేష్ , గ్రామ పార్టీ అధ్యక్షులు తాశంశెట్టి రఘు , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జీడి గట్టయ్య , పరమార్శించారు. మల్లయ్య కుమారులు , సుభాచంద్రబోస్ , ప్రసాద్ లను మృతికి గల కారణాలను అడిగి ఓదార్చారు.



## మృతురాలి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షులు పరామర్శ

### బియ్యం,నిత్యావసర వస్తువులు అందజేత

కేసముద్రం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గుణగంటి నర్సయ్య భార్య గుణగంటి మల్లమ్మ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ జల్లే సైదమ్మ రవీందర్ మాట్లాడుతూ.. అన్నా ఆపద ఉందని తెలియజేస్తే చాలు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ పేదల పక్షాన నిలుస్తూ నిరుపేదలకు సహాయం అందజేస్తున్న ఘనత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు ఉందని అన్నారు. అడగకుండానే సమ్మిగౌడ్ సేవలు నిరుపేద కుటుంబాలకు ఎన్నో విధాలుగా అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య,చాగంటి రాములు,చీకటి ప్రశాంత్, పుట్ట ప్రభాకర్ గౌడ్,బూర సురేష్ గౌడ్, శీలం మహేష్, దేవేందర్, రాజేందర్, సుమన్,రాజ్ కుమార్, వంశీ,మహేందర్, అశోక్,సన్నీ,శ్రీను, సంతోష్,సతీష్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామదేవతను దర్శించుకున్న ప్రజా ప్రతినిధులు



మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని గ్రామదేవత బొడ్రాయి మొదటి వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారంమాజీ మంత్రి,ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మరియు జెడ్పి చైర్పర్సన్ అంగోత్ బిందు ప్రత్యేక పూజలు నిర్వహించి వార్షికోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు. శని ఆదివారాలు జరిగే వార్షికోత్సవవేడుకలో పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ఘనపురపు అంజయ్య, ఎడ్ల వేణుమాధవ్, ఎడ్ల రమేష్, పిల్లి సుధాకర్, ఆకుల హరిప్రసాద్, కర్పూరపు గోపి, జంగాల సదాశివుడు తదితరులు పాల్గొన్నారు.

### తాడ్వాయిలో రెండు గంటలపాటు ట్రాఫిక్ జాం పట్టించుకొని పోలీస్ అధికారులు



మేడారం సూర్య బృందం ఫిబ్రవరి 23: హనుమకొండ నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు మరియు ఎటురు నాగారం నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు, వి. వి వి.ఐ.పి.వాహనాలు మేడారం వెళ్లే దారిలో దాదాపు రెండు గంటల పాటు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. కనీసం పోలీసులు ఏమాత్రం కూడా ఈ మార్గం శ్రద్ధ చూపక ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. ఇదే మార్గం గుండా మేడారం నుండి వచ్చే వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేదు. మేడారం వెళ్లడానికి వాహనాలు దాదాపు ఒక పది కిలోమీటర్ల వరకు బారు లు తీరాయి.



# ఎయిడ్స్ హెచ్.ఐ.వి అంటూ వ్యాధి కాదు




### వై,ఆర్, జె,కె, స్కీమ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన అవగాహన సదస్సు

### హెచ్.ఐ.వి సోకిన వారు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచన

బయ్యారం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలం గంధంపల్లి, కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో వై,ఆర్,జె,కేర్ లింక్ వర్క్ వర్కర్ స్కీం లింక్ సుదర్శన్ రావు ఆధ్వర్యంలో, ఎయిడ్స్ మరియు, హెచ్ఐవి వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎయిడ్స్, హెచ్ఐవి,టీబి. క్షయ వ్యాధులపై గ్రామ ప్రజలకు అవగాహన కలిగి ఉండి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్ఐవి,అనేది అంటువ్యాధి కాదు హెచ్ఐవి, అనేది అంటించుకునే ,వ్యాధి అని కలుషిత సూదులు, సీరంజీవులు, వాడటం వలన కలుషిత రక్తమార్పిడి,వలన అసురక్షిత లైంగిక సంబంధాల వలన,గర్భిణీ స్త్రీ నుండి పుట్టబోయే బిడ్డకు,వ్యాధి వస్తుందని వివరించడం జరిగింది.హెచ్ఐవి సోకినవారు క్రమం తప్పకుండా మందులు వాడాలని, సిడి ఫోర్. వైరల్ లోడ్. పరీక్షలను జిల్లా ప్రధాన ప్రభుత్వ హాస్పటల్లో చేయించుకోవాలని, ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ ఎమ్మెస్. డి సుజాత గారు ఆశ వర్కర్ యమునా సిహెచ్ రమణ వై ఆర్ జే కేర్ సూపర్వైజర్ వి. వీర కుమార్ గారు సి ఎల్ డబ్ల్యూ. సుదర్శన్ రావు గారు ఏఎన్ఎం. జానకి దేవి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

# జనగామ జిల్లా కలెక్టర్‌గా రిజ్వాన్ భాషా



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ : జనగామ జిల్లా కలెక్టర్గా రిజ్వాన్ భాషా షేక్ ను నియమిస్తూ శుక్ర వారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జనగామ కలెక్టర్ శివలింగయ్యను జీఏడికి రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. 2017లో ఐపిఎస్‌కు ఎంపికైన రిజ్వాన్ భాషా...జనగామ కలెక్టర్ గా నియమించిన రిజ్వాన్ భాషా 2017లో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి సినియారిటీలో 4వ ర్యాంకు సాధించారు. స్వస్థలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు పట్టణం కాగా రిజ్వాన్ భాషా సిరిసిల్ల లో శిక్షణ కలెక్టర్‌గా మూడు నెలలు పాట పని చేశారు. అనంతరం భూపాలపల్లి అదనపు కలెక్టర్‌గా , రెండేళ్లు అ దిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , జిడబ్ల్యూఎంసి కమిషనర్ గా 9 నెలలు పని చేశారు. తండ్రి మజీద్ షేక్ పోలీస్ శాఖలో సినియ ర్ క్లర్క్ గా పని చేస్తున్నారు. భార్య పేరు డాక్టర్ అఫ్రీన్ భాషా , తల్లి షహరి గృహిణి .

## అమ్మవార్ల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు, ఫిబ్రవరి 23, (సూర్య న్యూస్): సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఐయురారోగ్యాలతో సిరిసంపదలతో ఉండాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అమ్మవార్లను వేడుకున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి దంపతులు అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరను చేరుకొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత జాతరాల కంటే ఈసారి జరిగే జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు, మౌలిక సదుపాయాలు కల్పించామని భక్తులకు కూడా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జాతరకు రెండు నెలల ముందు నుండి జాతరకు సంబంధించిన అభివృద్ధి పనులను అది తొందరగా పూర్తి చేశామని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పడ్డాయని దీంతో భక్తులు శీఘ్రంగా అమ్మవాలను దర్శనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తో పాటు జాతర చైర్మన్ శీలం రమేష్, ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఎంపీపీ సుమలత రజనీకర్, జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు ,ఎంపీటీసీ బొమ్మగాని భాగ్యలక్ష్మి రవి, కాంగ్రెస్ నాయకులు బోరిగం స్వామి , పరకాల అసెంబ్లీ యూత్ కన్వీనర్ మాదాసి శ్రీధర్, అధికారులు , అగ్రంపాడు మాజీ సర్పంచ్ అన్నపూర్ణ రాజు, జాతర డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రంపహాడు జాతరలో అమ్మవార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు





ఆత్మకూరు ఫిబ్రవరి 23, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండలం లోని అగ్రం పాడ్ గ్రామంలోని శ్రీ సమ్మక్క - సారక్క అమ్మవార్లను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. శుక్రవారం నిండు జాతరలో అమ్మ వార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం



ప్రజలకు ఎల్లవేళలా సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు ఉండాలని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంటా దామర వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, పెద్దాపురం మాజీ సర్పంచ్ కమల రాజేశ్వరరావు, ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రైతులపై మోడీ ప్రభుత్వ కాల్పులను ఖండించండి




### ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు

### రైతులపై కాల్పుల పట్ల నిరసన

కేసముద్రం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): పంజాబ్, హర్యానా బార్డర్ లో బటిండా జిల్లా ఖనౌరి వద్ద శాంతి యుతంగా నిరసన తెలియజేస్తున్న రైతాంగం పై బిజెపి నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం,హర్యానా రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పోలీసులు రైతులపై రబ్బర్ బుల్లెట్లతో, టియర్ గ్యాస్ గోళాలతో విచ్చలవిడిగా జరిపిన కాల్పులతో అనేకమంది రైతులు గాయపడ్డారని,శుభకరన్ సింగ్య అనే యువరైతు మరణించాడని,పోలీసుల పాశవిక చర్యను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్. కె ఎం జాతీయ కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కేసముద్రం లో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉ ద్దేశించి ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం రైతులపై కాల్పులు జరపడం ద్వారా తన క్రూర స్వభావాన్ని బయటపెట్టుకుకుందని అన్నారు.రెండు సంవత్సరాల క్రితమే రైతుల డిమాండ్లను పరిష్కరిస్తారని వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చి అమలు పరచకుండా తిరిగి చర్చల పేరుతో మభ్యపెడుతుందని, ఇచ్చిన హామీలను అమలు నేయాలని ఉద్యమిస్తున్న రైతాంగం పై దాడుల ద్వారా అణిచి వేయాలని చూస్తుందని మండిపడ్డారు.ఇప్పటికైనా రైతాంగ డిమాండ్లపై కేంద్రం ఇచ్చిన రాతపూర్వ హామీని అమలు చేయాలని రైతాంగం పై దాడులు, మారణకాండను ఆపు చేయాలని, ఖచౌరి కాల్పులకు బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ కార్యదర్శి బండి రాజు, ఉపాధ్యక్షులు జిలకర బాబు ,నూకల లింగస్వామి,పబ్బతి సాగర్, బట్టు మధు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి









మేడారం ,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: మేడారం సమ్మక్క, సారలమ్మలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అమ్మ వారికి నిలువెత్తు బంగారం( బెల్లం ), పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దుద్దిల్ల శ్రీధర్ బాబు , ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ మురళి నాయక్, ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, జాతర ప్రత్యేక అధికారులు శరత్, అర్వి కర్ణన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పిఓ అంకిత్, ఎస్పీ శబరిష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



## పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ల కు అనుమతి లేదు

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 23,మేజర్ న్యూస్(సూర్య): పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలనిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మార్చి 18వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలు, ఫిబ్రవరి 28వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలపై అదనపు కలెక్టర్లు అదనపు ఎస్పి తో కలిసి జిల్లా అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు.ముందుగా పదవ తరగతి పరీక్షల నిర్వహణపై కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 18వ తేదీ నుండి ఏప్రిల్ రెండవ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించ బడతాయని జిల్లాలో సుమారు 8500 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా వారి కొరకు 49 కేంద్రాలలో 204 పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ కొనసాగుతుందని, 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లు మూయి స్తామన్నారు.అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఒక గంట ముందుగానే చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాకు, త్రాగునీటి ఏర్పాట్లకు, పారిశుద్ధ్యం మెరుగుకు, వైద్య శిబిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.పరీక్షలు రాసే అభ్యర్థులు సెల్ ఫోన్లు కు అనుమతి లేదని అదేవిధంగా సాంకేతిక పరికరాలకు కూడా అనుమతించబోమని తెలియజేశారు.ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 28వ తేదీ నుండి మార్చి 14 వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు జిల్లాలో 19 కేంద్రాలలో 9 వేలమంది పరీక్షలకు హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వర్తిస్తున్న ఇన్విజిలేటర్స్ కు సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు.పరీక్షలను సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్ అదనపు ఎస్పి చెన్నయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వివిఐపీల తాకిడితో

# విసిగిపోయిన భక్తులు



మేడారం సూర్య బృందం, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్): సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరలో శుక్రవారం వివిఐపీల తాకిడి ఎక్కువైంది. శుక్రవారం ఉదయం గవర్నర్ తమిళసై, కేంద్ర మంత్రి అర్జున్ ముండా, మొక్కలు చెల్లించుకోగా మధ్యాహ్న ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు తల్లగడ్డకు వెళ్లి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో గంటలపాటు భక్తులను క్యూ లైన్ లో నిలిపివేశారు. ఇప్పటికే కిలోమీటర్ల మేర నడిచి విసిగి వేసారి పోయిన భక్తులు క్యూ లైన్ లోకి చేరుకొని తల్లులను దర్శించుకుందామని అనుకునే తరుణంలో క్యూలైన్లోనే భక్తులను ఆపివేయడం విసిగి వేసారి పోయారు. ఓపిక నశించిన భక్తులు చలువ పందిలను తొలగించుకొని ముఖ్యమంత్రి డౌన్ డౌన్.. శీతక్క డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భక్తుల నినాదాలు వివిఐపి లకు వినిపించకుండా డప్పుల చప్పుడు పెంచినప్పటికీ భక్తుల వ్యతిరేక హోరు మాత్రం ఏ మాత్రం తగ్గలేదు.



# ప్రజలు సంతోషంగా ఉండాలని తల్లులను వేడుకున్న

మొదటి పేజీ తరువాయి..

గవర్నర్ మాట్లాడుతూ భారత దేశంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ముఖ్యంగా గిరిజనులు ఐక్యంగా ఉండా సంతోషంగా ఉండాలని వన దేవతలను మొక్కుకున్నట్లు తెలిపారు. గవర్నర్ హోదాలో ఇప్పటి వరకు మూడు సార్లు సందర్శించి అమ్మ వార్లను దర్శించి మొక్కులు అప్పచెప్పడం అదృష్టంగా భావిస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి చేయాలనే తనకున్న బలమైన కోరికతో ఇక్కడి 6 గిరిజన గ్రామాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు.

## దేశంలోనే అతి పెద్ద అదివాసీ జన జాతర మేడారం: కేంద్ర మంత్రి అర్జున్ ముండా

దేశంలోనే అతి పెద్ద గిరిజన జాతర మేడారమని కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా అన్నారు. మేడారంలో వన దేవతలను దర్శించుకొని కేంద్ర మంత్రి మాట్లాడారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో గిరిజనులు ఎక్కువగా ఉంటారని రెండు రాష్ట్రాల అది వాసులకు మేడారం వరమని అన్నారు. మేడారాన్ని ట్రైబల్ ఫెస్టివల్ జాతరగా జరిపేందుకు ప్రధాన మంత్రి మోడీ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామి ఇచ్చారు.

## గవర్నర్‌కు, కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై , కేంద్ర గిరిజన , సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా శుక్రవారం ఉదయం హెలికాప్టర్‌లో మేడారం చేరుకున్న





సందర్భంగా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ త్రిపాఠి, ఈటెల రాజేందర్ లు ఘన స్వాగతం పలికారు. అనంతరం వన దేవతల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు బంగారాన్ని సమర్పించారు. వారి వెంట అధికారులు పాల్గొన్నారు.











## ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకానికి......

# అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

### చేతి వృత్తులు చేసే వారికి ఈ పథకం ఎంతో ప్రయోజనం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి వి శ్వ కర్మ యోజన పథకానికి నైపుణ్య ధ్రువీకరణ తరువాత 5 నుండి 7 రోజుల పాటు ప్రాథమిక శిక్షణ ఉంటుందని చెప్పారు. 15 రోజులు పాటు అధునాతన శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. శిక్షణ తరువా త 15వేల విలువైన పని ముట్ల ను ప్రోత్సాహకంగా అందిస్తారని పేర్కొన్నారు. బ్యాంకు ద్వారా మొదటి విడతగా లక్ష రూపాయలు , రెండో విడతగా రెండు లక్షల రూపాయలు రుణం అందిస్తారని చెప్పారు. స్వయం ఉపాధిగా వృత్తిలో చేతి పని ముట్ల ను ఉపయోగించే వడ్రంగి , కమ్మరి, మేదరి, ఉప్పరి , వెదురు బుట్టలు అల్లే వారు, బొమ్మలు వేసే వారు, రజకులు, నాయి బ్రహ్మణ, దర్జీలు, చేపల వలలు తయారు చేసే వారికి ఈ పథకం ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. అర్హులైన చేతి వృత్తులు , హస్త కళాకారులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ లో దరఖాస్తు



చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, జిల్లా పరిశ్రమ ల శాఖ జనరల్ మేనేజర్ ఎం. హరిప్రసాద్, వ్యవయసాయ జెడి రవీందర్ సింగ్ , డిసిఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.